بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 20.11.2015 (Telugu)

**ఇస్లాం వ్యాప్తికి ఎలాంటి ఖడ్గము అవసరము లేదు. ఇస్లాం వ్యాప్తికి అల్లాహ్ తాలాపై సంపూర్ణ నమ్మకము, పూర్తి విశ్వాసము కలిగిన వ్యక్తుల అవసరము గలదు. ఇస్లాం వ్యాప్తికి ప్రార్థన గొప్ప ప్రమాణములు గల వారి అవసరము గలదు. ఇస్లాం వ్యాప్తికి రక్తసిక్తమును వీడి తమ మనసులకు విరుద్ధముగా పోరాడి తమ ఆచరణ స్థితిని మెరుగుపరచుకునే వారి అవసరము గలదు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 20.11.2015 తేదీన మస్జిద్ బైతుల్ అహద్ - జాపాన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూరతుల్ హజ్ అధ్యాయములోని 41వ సూక్తిని పఠించిరి.

اَلَّذِيْنَ اِنْ مَّكَّنّٰهُمْ فِى الْاَرْضِ اَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَاَمَرُوْا بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ ؕ وَلِلّٰهِ عَاقِبَةُ الْاُمُوْرِ -

అనువాదము: వారికి భూమిపై మేము వైభవమును ప్రసాదించినచో వారు ప్రార్థన (నమాజ్) స్థిరపరచుదురు. దానము (జకాత్) చేయుదురు. సత్కర్మలనాదేశింతురు. దుష్కర్మలతో ఆపుదురు. ప్రతి విషయపు అంతము అల్లాహ్ అధీనములోనే యున్నది.

అల్‌హందులిల్లాహ్! అహ్మదియ్య జమాఅత్‌నకు నేడు తన మొదటి మస్జిద్‌ను నిర్మించు భాగ్యము లభించెను. దీని నిర్మాణమును అల్లాహ్ తాలా అన్ని విధాలా శుభప్రదము చేయుగాక! మస్జిద్ నిర్మాణ ఉద్దేశమును మీరు పూర్తి చేయువారగుదురుగాక! మస్జిద్ నిర్మించి మనము జాపాన్ వచ్చిన ఉద్దేశము పూర్తి అయినదని భావించలేము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరు ఉద్దేశమును పూర్తి చేయుటకు కృషి చేసినప్పుడు ఈ ఉద్దేశము పూర్తగును. ఆ ఉద్దేశమేమనగా మనము అల్లాహ్ తాలాతో సంబంధము ఏర్పరచుకొని అతని ఆరాధన హక్కును చెల్లించువారము కావలెను. మనము అతని ప్రాణుల హక్కును చెల్లించువారము కావలెను. మన స్థితుల వైపు చూచుచు దాని ఉన్నత ప్రమాణములు పొందువారము కావలెను. మనము ఇస్లాం అందమైన సందేశమును, దాని అందమైన బోధనను ఈ జాతి ప్రతి వ్యక్తి వరకు చేర్చువారము కావలెను. జాపాన్‌కు ధార్మిక స్వాతంత్రము లభించగా ధర్మము వైపు జాపానీయులకు శ్రద్ధ కలిగినప్పుడు ఇస్లాం వైపు కూడ శ్రద్ధ కలిగెను. ఈ విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తెలుపగా జాపానీయులకు స్వచ్ఛమైన ఇస్లాంను అందించు గట్టి కోరికను వారిట్లు వ్యక్తపరచిరి. ఇతర ముస్లిములు దైవవాణి ద్వారమును మూసివేసి తమ మతమును నిర్జీవిగా చేసిరి. ఎంతో వ్యాకులతతో ఇంకను ఇట్లనిరి. దైవవాణి ద్వారము మూసివేయబడినదని చెప్పి ముస్లిములు కేవలము తమపైనే దౌర్జన్యము చేయక ఇతరులకు కూడ తమ విశ్వాసములను, దుష్కర్మలను చూపి ఇస్లాంలో చేరకుండా చేయుచున్నారు. ఇతర మతములను అంతము చేయుటకు వారి వద్ద ఎటువంటి ఆయుధము యున్నది? వారిని విశ్వసించువారితో వారిట్లనిరి. ప్రతిభ, ధైర్యము గల వ్యక్తులను ఇందుకు ఈ జమాఅత్‌లో సిద్ధము చేయవలెను. అనంతరం జాపానీయులకు సందేశమందించుటకు పుస్తకము రచించు కోరికను కూడ వారు వ్యక్తపరచిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణలో వారి సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారొచ్చిరి. జాపాన్ కూడ ఇందులో యున్నది. దీవులు కూడ ఇందులో యున్నవి. ఇతర ప్రపంచము కూడ యున్నది. ఈ దేశములో వచ్చే అవకాశము మీకు లభించుట అల్లాహ్ తాలా అనుగ్రహము, ఉపకారమే. హజ్రత్

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ బాధను ఇట్లు వ్యక్తపరచిరి. ఇతర ముస్లిములు జాపాన్‌లో ఇస్లాంను ఎలా వ్యాపింపజేయుదురు? అల్లాహ్ తాలా సువార్తవాణి ద్వారమును మూసివేసి ఇస్లాం ధర్మమును నిర్జీవిగా మార్చివేసిరి. జాపానీయులకు లేదా ప్రపంచములోని ఇతర దేశములో నివసించుచున్న వారికి నిర్జీవ మతమేమవసరం? ఇస్లాం బ్రతికియున్నదని మీరే సాక్ష్యమివ్వగలరు, దాని విశిష్టతలను ప్రపంచానికి చూపగలరు. అల్లాహ్ తాలాతో బంధమేర్పడు ద్వారమును మూసివేసినప్పుడు మీలో ఇతరులలో భేదమేమున్నది. ప్రపంచముపై ఇస్లాం ఆధిక్యతను నిరూపించుటకు అల్లాహ్ తాలాతో సజీవ బంధమును నిరూపించవలసిన అవసరమున్నది. తాను ప్రేమించుచున్న వ్యక్తితో అల్లాహ్ తాలా నేడు కూడ మాట్లాడునని ప్రపంచానికి తెలిపి ఆధిక్యతను నిరూపించవచ్చును. ఈ ఆధిక్యతను నిరూపించుటకు ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా సంబంధమును ఏర్పరచుకోవలెను. ఇస్లాం వ్యాప్తికి ఎలాంటి ఖడ్గము అవసరము లేదు. ఇస్లాం వ్యాప్తికి అల్లాహ్ తాలాపై సంపూర్ణ నమ్మకము, పూర్తి విశ్వాసము కలిగిన వ్యక్తుల అవసరమున్నది. ఇస్లాం వ్యాప్తికి ప్రార్థన గొప్ప ప్రమాణములు గల వారి అవసరమున్నది. ఇస్లాం వ్యాప్తికి రక్తసిక్తమును వీడి తమ మనసులకు విరుద్ధముగా పోరాడి తమ ఆచరణ స్థితిని మెరుగుపరచుకునే వారి అవసరమున్నది. ఈ విధముగా తమ ప్రార్థనల ప్రమాణమును పెంచుకొంటూ ఇస్లాం అందమైన బోధనతో ఇతరులకు ప్రచారము చేయు అతి పెద్ద బాధ్యత నేడు అహ్మదీయులపై యున్నది.

నిర్మించిన ఈ మస్జిద్ హక్కును చెల్లించుము. దీని హక్కు చెల్లించుటకు 5 పూటలు దీనిలో హాజరుకాగలరు. దీని హక్కు చెల్లించుటకు తమ ఆచరణ స్థితులను పరిశీలించుకొనుము. దీని హక్కు చెల్లించుటకు ప్రచార మైదానములో విశాలత ఏర్పరచుకొనుము. ఇస్లాం పరిచయము చేయదలచిన చోట మస్జిద్ నిర్మించుము, తద్వారా ప్రచార, పరిచయ ద్వారములు తెరుచుకొనునని ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. తమ ప్రార్థన ప్రమాణములను పెంచుకొంటూ ప్రచారము కొరకు కూడ తమను తాము సిద్ధము చేసుకొను బాధ్యత ఈ మస్జిద్ మీపై వేయుచున్నది. ప్రారంభము కంటే ముందు ఈ మస్జిద్‌కు మీడియా చాలా కవరేజి ఇచ్చినది. దీని ద్వారా శాంతినాశించు ఇస్లాం సందేశమును దేశమునకు అందించెను. ఈ పరిచయముతో లబ్ది పొందుట ఇక్కడ నివసించుచున్న ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. జాపానీయులకు మస్జిద్ క్రొత్త విషయము కాదు. ఇక్కడ సుమారు వంద మస్జిదులున్నవని వినికిడి. మన ఈ మస్జిద్ ప్రరంభోత్సవ ప్రాముఖ్యత ఎందుకు ? ఎందుకనగా మనము ఇతర ముస్లిముల కంటే భిన్నమైన ఇస్లాం చిత్రము అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన నిజమైన చిత్రమును చూపెదము. దానినే చూపుటకు ఈ కాలములో అల్లాహ్ తాలా వారి నిజమైన బానిసను పంపెను. ఈ చిత్రమును చూపుటకు మీరు మీ బాధ్యతను చెల్లించవలెను. విశ్వాస గట్టితనము వరకే పరిమితము కాకుండా తమ ఆచరణ ప్రమాణములను పొందుటకు కృషి చేయనంత వరకు మీరు ఈ బాధ్యతలను నిర్వర్తించలేరు. పరస్పర ప్రేమానురాగము, సోదరభావమును పంచువారు కావలెను. ఆచరించదగ్గ మన మజమాని, వారి నిజమైన బానిస చూస్తున్న వైపు మన చూపును త్రిప్పుకోవలెను. దీని ప్రస్తావన మనకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో లభించును. అల్‌హందులిల్లాహ్ మేము ఈ కాల ఇమామ్‌ను విశ్వసించితిమి, మేము అహ్మదీయులము అనుట సరిపోదు. నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ తాలా కొన్ని విషయములను సూచించెను. ఈ కాల ఇమామ్‌ను విశ్వసించిన మనమే ఈ కాలములో వాటి ఉద్దేశితులము. ధర్మ దృఢత్వము కొరకు ఖిలాఫత్ వ్యవస్థ గలదు. ఒక అహ్మదీ ముస్లిం, ఈ కాల ఇమామ్‌ను విశ్వసించు, ఖిలాఫత్‌తో సంబంధము గలదని ప్రకటించువారికి అల్లాహ్ తాలా కొన్ని ప్రాథమిక సూత్రములను బోధించెను. ఒకటి నమాజులను సలుపు వైపు దృష్టి సారించుము. మీ జన్మ ముఖ్య ఉద్దేశమిదే. నమాజులను సలుపనిచో, ప్రార్థనల వైపు దృష్టి సారించనిచో మేము నిజమైన ముస్లిములమను ప్రకటన వ్యర్థమైనది. మేము

ప్రపంచములో విప్లవము సృష్టించుతామను ప్రకటన కూడ అర్ధరహితమైనది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసను విశ్వసించినామను ప్రకటన కూడ నిరర్థకమే. ఎందుకనగా అల్లాహ్ తాలాతో మానవున్ని జోడించుటకే వారు తమ ఆగమన ఉద్ధేశమని తెలిపిరి. రెండవ ఉద్ధేశము ఒకరు మరొకరి హక్కులను చెల్లించుట. అల్లాహ్ తాలాతో భయపడుట, అతని ప్రార్థన హక్కును చెల్లించుట నిజమైన దాసుల ప్రత్యేకత అని ఈ సూక్తిలో కూడ అల్లాహ్ తాలా తెలిపెను. అల్లాహ్ తాలా ప్రీతి కొరకు, మానవ జాతి మేలు కొరకు తమ ధనములో నుండి ఖర్చు చేయుదురు. కేవలము తమ జీవితములోనే విప్లవము సృష్టించక తమ ఉదాహరణలను ఇతరులకు చూపి వారిని కూడ తమతో కలుపుకొందురు. జీవిత ముఖ్యమైన ఉద్ధేశమేమిటి ? షైతాన్ నుండి ఎలా రక్షించుకోగలరో తెలుపుదురు. మనపై అల్లాహ్ ఉపకారము గలదు. ఇతర ముస్లిములు చెల్లాచెదురైయున్నారు. ఒక్క దిశకు పిలుచు ఏక పిలుపు వారి వద్ద లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు అనుగ్రహము అల్లాహ్ తాలా మనకు కల్పించి, వారి తరువాత ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా దృఢత్వము కల్పించెను. మనము ఒక్క పిలుపుపై నిలబడేవారము, కూర్చొనేవారము. ప్రభుత్వము లభించుటయే దృఢత్వము కాదు. ఒక గౌరవము ఏర్పడుట, మనశ్శాంతి కలుగుట కూడ దృఢత్వమే. ప్రభుత్వములు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బానిసత్వములో నిజమైన ఇస్లాంను గుర్తించు సమయము కూడ వచ్చును. కానిప్పుడు కూడ ఇస్లాం నిజమైన బోధన తెలుపగలరని ప్రపంచము మన వైపు చూచుచున్నది. ఇప్పుడు ప్రపంచముపై వేయుచున్న ఈ ప్రభావము కూడ ఒక దృఢత్వమే, గౌరవమే. అల్లాహ్ తాలా విషయము వైపు దృష్టి సారించువారే దీనితో లబ్ది పొందెదరు. ఈ శుభమునకు వారసులగుటకు సత్కర్మలను అవలంభించుము. దానిని వ్యాపించుము, దుష్కర్మల నుండి దూరముండుము, ఇతరులను రక్షించుము. దీనిని ఆచరించనంత వరకు, ఈ ప్రాథమిక సూత్రమును అలవంభించనంత వరకు ప్రగతి సాధించుచు పోవుదరు.

తమ కర్మలలో అభివృద్ధి చేయుచు పోవుటకు ప్రతి అహ్మదీ సదా దృష్టి సారించవలెను. అప్పుడు ప్రపంచమును తమ వైపు ఆకర్షించగలము. ప్రభుత్వములు ఈ నిజమైన బోధనను స్వీకరించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో వచ్చినప్పుడు దృఢత్వమునకు ఇదే కారణమగును. గొప్ప గొప్ప ఉద్ధేశములకు అల్లాహ్ తాలా నిజమైన ముస్లిములకు శుభవార్త అందించుచున్నాడు. తమ జన్మ ఉద్ధేశమును గుర్తించుము. తమ మానసిక కోరికల బదులు అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ప్రయత్నించుము. పరస్పరము ప్రేమానురాగముతో యుండుము. ఆ ఆప్యాయతను సమాజములో వ్యాపింపజేయుము. అల్లాహ్ తాలా మనతో ఆశించిన విశిష్టతలను కల్పించుకొనుము. మస్జిద్ నిర్మించడంతో మాత్రమే ఆ విశిష్టతలు ఏర్పడవు. ఇందుకు ప్రయత్నించవలెను. ఆ విశిష్టతలను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలిపెను. (తౌబహ్ సూక్తి 112)

اَلتَّآئِبُوْنَ الْعَابِدُوْنَ الْحَامِدُوْنَ السَّآئِحُوْنَ الرَّاكِعُوْنَ السَّاجِدُوْنَ الْاٰمِرُوْنَ
بِالْمَعْرُوْفِ وَالنَّاهُوْنَ عَنِ الْمُنْكَرِ وَالْحَافِظُوْنَ لِحُدُوْدِ اللّٰهِ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ۔

అనువాదము: క్షమాపణ కోరువారు, ఆరాధించు వారు, అల్లాహ్‌ను కొనియాడువారు, (అల్లాహ్ మార్గములో) ప్రయాణము చేయువారు, (అల్లాహ్ కొరకు) మోకరిల్లు వారు, సాష్టాంగము చేయువారు, మంచి మాటలను ఆదేశించువారు, చెడు మాటల నుండి ఆపువారు, అల్లాహ్ పరిమితులను కాపాడువారు, (వీరందరు నిజమైన విశ్వాసులు). నీవు విశ్వాసులకు శుభవార్తనందించుము.

పశ్చత్తాపపడుట నిజమైన విశ్వాసికి మొదటి నిబంధన. అనగా తన పాపములను అంగీకరించి, వాటి నుండి దూరముండుటకు సంపూర్ణ ప్రతిజ్ఞ చేయవలెను. పాపములు పెద్దవి మాత్రమే కాదు. వ్యవస్థలో దుష్టత్వమును

కలిగించే చిన్న చిన్న తప్పులు కూడ పాపములగును. ఈ ప్రతిజ్ఞను పాటించినప్పుడు అల్లాహ్ తాలా ప్రార్థన హక్కును చెల్లించుచు, అతని ప్రార్థన చేయుట ఒక విశ్వాసి కర్తవ్యము. అల్లాహ్ తాలా ఇష్టము ప్రకారము తనను తాను నడుపుట ఒక విశ్వాసి కర్తవ్యము. అల్లాహ్ తాలా ఇష్టమేమిటి ? నేనింతకు ముందు చెప్పినట్లు అల్లాహ్ తాలాను ఆరాధించుటయే అల్లాహ్ తాలా ఇష్టము. అల్లాహ్ తాలా ఇట్లనెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُوْنِ (అజ్జారియాత్:57) అనగా జిన్నాతులను, మానవులను నన్ను ఆరాధించవలెనను ఉద్దేశముతో నేను పుట్టించితిని. కనుక ధనికులు, వ్యాపారులు కూడ ప్రార్థన నుండి తప్పించుకోలేరు, సాధారణ మానవులు, పేదలు కూడ ప్రార్థనలో అలసత్వము వహించే అవకాశము లేదు.

అల్లాహ్ తాలా ఆస్థానములో సర్వమును త్యాగము చేయుచు, తమ అహంభావమును వీడుచు, తమ గౌరవమును మరచిపోవుచు, అతని ఆజ్ఞలను పాటించుచు వ్యవస్థను అవలంభించు వైపు శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. అల్లాహ్ ఆదేశమైనందునే వ్యవస్థ విధేయత వహించవలెను. ఇది కూడ అల్లాహ్ తాలా సామీప్యము నందించును. మానవునిలో వినమ్రత యున్నప్పుడు సాష్టాంగములు అల్లాహ్ తాలా సామీప్యమునందించును. దీనిని మనము అన్వేషించవలెను. ఈ వినయపూరిత సాష్టాంగములు చేయు అనుగ్రహము మనకు లభించినప్పుడు అల్లాహ్ తాలా సామీప్యమును పొందుటకు తీవ్రముగా ప్రయత్నించవలెను. తమ పూర్తి ప్రతిభను వినియోగించి ఇతరులకు కూడ మంచి మాటలు చెప్పి అల్లాహ్ దగ్గరికి చేర్చవలెను. అనంతరం ప్రచారము వైపు దృష్టి సారించుము. ప్రపంచములో నాశనమగుచున్న వారిని కూడ అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లేటట్లు చేయవలెను. ఇతరులను పాపములలో మునగకుండా, అగ్నిలో పడకుండా రక్షించుము. నేడు ఇదే ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. అల్లాహ్ తాలా అసంతృప్తి నుండి రక్షించుట మన బాధ్యత. నిజమైన విశ్వాసులు అల్లాహ్ తాలా హద్దులను రక్షింతురని అల్లాహ్ తాలా తెలిపెను. ఈ విషయములను గుర్తుంచుకొని, వాటిని రక్షించుము. అనగా అల్లాహ్ తాలా సూచించిన విషయములను ఆచరించుటకు పూర్తి శ్రద్ధతో ప్రయత్నించుము. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపిన విషయములను రక్షించుట కూడ మన కార్యమే. అల్లాహ్ తాలా, అతని ప్రవక్త తెలిపిన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన, జమాఅత్‌తో ఆశించిన విషయముల వైపు శ్రద్ధ వహించుము. ఈ విషయముల వైపు కూడ శ్రద్ధ వహించుము. మీకు వర్తమాన ఖలీఫా సూచించిన వాటిని వినుము, వాటిని ఆచరించుము. తమ విశ్వాసము, ఆచరణను రక్షించుము. ఈ కాలములో ఖిలాఫత్ బహుమానముతో అల్లాహ్ మనలను కరుణించెను. దానిని గౌరవించుము. ధర్మ పటిష్టత కొరకు అల్లాహ్ తాలా దీనిని అనివార్య నిబంధనగా చేసెను. ఈ విషయములను ఆచరించువారికి అల్లాహ్ శుభవార్త నందించెను. తమ స్థితులను పరిశీలించి నిజమైన విశ్వాసులని శుభవార్తనందించిన వారిలో చేరుము. ఈ కాల పరిశోధనలను కూడ అల్లాహ్ తాలా మన అధీనములో చేసి మనపై ఉపకరాము చేసెను. ప్రతి సం॥ ఎమ్.టి.ఏ. కొరకు జమాఅత్ లక్షలాది రూ॥ ఖర్చు చేయుచున్నదని గ్రహించవలెను. ఇది ప్రచారము, శిక్షణ కొరకు ఉత్తమ సాధనము. అన్నిటిని మించి వర్తమాన ఖలీఫాతో సంబంధమునకు కారణము. తల్లిదండ్రులు తమ భావి తరాలను రక్షించుకోదలచినచో వర్తమాన ఖలీఫా కార్యక్రమాలతో తమను తాము జోడించుకొని, తమ సంతానమును కూడ జోడించవలెను. మీ ఫలానా ఖుత్బా లేదా కార్యక్రమము విని మాకు ధర్మ వాస్తవము తెలిసినదని కొందరు అహ్మదియేతరులు కూడ నాకు వ్రాయుదురు. ధర్మము నేర్చుకొనుటకు, శిక్షణ కొరకు, ఐక్యత ఏర్పడుటకు వర్తమాన ఖలీఫా కార్యక్రమాలతో ముడిపడుట అహ్మదీయుని కొరకు అనివార్యము. జాపానీ అహ్మదీయులకు కూడ నేను తెలుపునదేమనగా ధర్మమును నేర్చుకొనుము, తమ విశ్వాసము, నమ్మకములో పెరుగుము. జన్మతః లేదా పాత అహ్మదీ ఎలా యున్నాడోనని చూడకుము. ధార్మిక విషయములో అతడు బలహీనంగా

యున్నచో మీరు అతని కొరకు మార్గదర్శనముగా మారుము. అల్లాహ్ తాలా ఎవరి బంధువు కాదని నేనింతకు ముందు కూడ అనేక సార్లు చెప్పినాను. సత్కర్మలు చేయు, తమ ప్రార్థన ప్రమాణములను పెంచువారికి అల్లాహ్ తాలా సహాయ, సహకారము లభించును. ఈ సూత్రమును తమ దృష్టిలో యుంచుకొని ప్రతి అహ్మదీ తమ జీవితమును గడుపువారగుగాక! ఈ మస్జిద్ ప్రతి అహ్మదీయుని విశ్వాసము, అతని ఆచరణ స్థితిలో కూడ ఒక విప్లవాత్మక మార్పునకు కారణమగుగాక! తాత్కాలిక కోరిక, ఉత్సాహముతో మాత్రమే మస్జిద్ నిర్మించువారము కాక వాస్తవ రీతిలో దీని హక్కు చెల్లించువారమగుగాక!

మస్జిద్ వివరములిట్లు గలవు. వెయ్యి చదరపు మీటర్లలో మస్జిద్ స్థలము యున్నది. 2 అంతస్తుల భవనము. ఈ ప్రాంత ప్రధాన రహదారి ప్రక్కన గలదు. ఈ ప్రాంత ప్రధాన పెద్ద రహదారులను పరస్పరము ఇది కలుపును. హైవే ఎగ్జిట్ సమీపములో యున్నది. రెండు హైవేజ్ దీనికి కలుస్తాయి. సమీపములోనే రైల్వే స్టేషన్ యున్నది. ఈ రైల్వే స్టేషన్ నుండి రైలు నగోయ ఆంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు నేరుగా వెళ్లును. ఈ విధముగా కూడ ఇందులో చాలా సౌకర్యములు గలవు. మస్జిద్ పేరు నేను 'బైతుల్ అహద్' అని పెట్టినాను. శుభము కొరకు ఇక్కడ మస్జిద్ ముబారక్, దారుల్ మసీహ్ ఇటుకలు కూడ పెట్టబడినవి. భవన మొదటి అంతస్తులో మస్జిద్ ప్రధాణ హాల్ యున్నది. అక్కడ 500 మంది నమాజ్ చేసే అవకాశమున్నది. పై అంతస్తులో స్త్రీల హాల్ యున్నది. కొంత వరండా యున్నది. చిన్న టెంట్ సామాగ్రి వేసి ఏదైనా వేడుక నిర్వహించవచ్చు. దీనిని కలుపుకొనినచో 7,8 వందల మంది నమాజ్ చేయగలరు. రెండవ అంతస్తులో కార్యాలయమున్నది. చిన్న గ్రంధాలయమున్నది. స్త్రీల హాల్, మురబ్బి ఇల్లు, అతిథుల గదులున్నవి. ఈ మస్జిద్ భవనమును కొనుగోలు చేయబడినది. కాని తరువాత ఇందులో మార్పులు చేయబడెను. మస్జిద్ రూపమిచ్చుటకు నాలుగు కోణములలో గోపురములు నిర్మించబడినవి. గుంబద్ కూడ నిర్మించబడెను. ప్రధాన రహాదారిపై యున్నందున ప్రజలను ఆకర్షణకు కేంద్ర బిందువైనది. ఉత్తర తూర్పు ఆసియా దేశములైన చైనా, కోరియా, హాంగ్ కాంగ్, తైవాన్‌లో ఇది జమాఅత్ మొదటి మస్జిద్. ఇతర ప్రాంతములలో ద్వారములు తెరుచుటకు అల్లాహ్ తాలా దీనిని కారణము చేయుగాక! అక్కడ కూడ జమాఅత్ అభివృద్ధి చేసి, మస్జిదులు నిర్మించే గాక!

ఈ భవనమును కొనుగోలు చేసి మస్జిద్ నిర్మించనైనది. జూన్ 2013 సం॥లో ఈ భవనమును కొనుగోలు చేసిరి. కొనుగోలు, నిర్మాణములో మొత్తం 13 కోట్ల 78 లక్షల పేన్ అనగా సుమారు 12 లక్షల డాలర్ల నగదు ఖర్చు అయినది. సగం కంటే కొంచెం తక్కువ కేంద్ర నిధులు కాగా మిగతా నగదు ఇక్కడి చిన్న జమాఅత్ పెద్ద త్యాగము చేసి చెల్లించినది. అల్లాహ్ తాలా వారందరికి ప్రతిఫలము నొసంగుగాక! ఇందుకు కొన్ని పెద్ద పెద్ద ఆర్థిక త్యాగపూరిత సంఘటనలు జరిగినవి. వసూలు చేయు వ్యక్తి లేదా ఆర్థిక కార్యదర్శి మస్జిద్ బైతుల్ అహద్ నిర్మాణము గురించి పిలుపునివ్వగా ఒక అహ్మదీ మా ఇంటికి రాగలరు, ఉన్నదంత చెల్లింతునని తన ఇంటికి తీసుకెళ్లిరి. వీరి భార్య జాపానీ సంతతిరాలు. ఇంట్లో చందా విషయము చెప్పగా వారు వివిధ డబ్బాలు తీసుకొచ్చి ముందట పెట్టిరి. వాటిలో నుండి నగదు తీయగా లేదా వస్తువులు సుమారు 10 వేల డాలర్ల విలువ తేలినది. జాపాన్ అధ్యక్షులు ఇంకా ఇట్లు తెలిపిరి. కొందరి స్థితి చాలా ఇబ్బందితో యున్న విషయము మాకు తెలుసు. కాని వారు తమ ఖర్చులను తగ్గించుకొని అల్లాహ్ తాలా గృహము కొరకు త్యాగము చేయు అనుగ్రహము పొందిరి. మేము చెల్లించుటకు రెండు రెండున్నర లక్షల డాలర్లు తక్కువ పడినప్పుడు గతములో చందా చెల్లించినవారు పెద్ద త్యాగము చేయుచు ఇబ్బంది పడి పూర్తిగా శ్రమించి, ఉన్నదంతా మరల చెల్లించిరి. ఈ విధముగా సుమారు 7 లక్షల డాలర్లు ప్రోగైనవి. ఒక నవయువకుడైన విద్యార్థి పార్ట్ టైమ్ ఉద్యోగము చేయుచున్నారు. 80 వేల పేన్ రూ॥ వారికి వేతనము లభించుచున్నది. అందులో నుండి ప్రతి నెల 50 వేల పేన్ రూ॥ మస్జిద్ కొరకు ఇప్పటి వరకు చెల్లించు భాగ్యము

పొందిరి. లేదా నివేదిక సిద్ధము చేయుచున్నంత వరకు చెల్లించుచున్నారు. అహ్మదీ బాలలు పెద్ద త్యాగము చేయుచున్నారు. తమ నెలవారి ఖర్చులను తీసుకొచ్చి మస్జిద్ కొరకు చందా చెల్లించిరి. బాలలలో అందరి కంటే ఎక్కువ ఒక అమ్మాయి త్యాగము చేసినది. విభిన్న కరెన్సీ రూపంలో వివిధ సందర్భములలో తమ పెద్దల నుండి లభించిన కానుకలను చెల్లించెను. ఆమె ప్రోగు చేసిన నగదు మొత్తం దాదాపు 9 వేల డాలర్లు అయినది. మొత్తం చెల్లించెను. అహ్మదీ మహిళలు కూడ గొప్ప త్యాగములు చేసిరి. తమ ఆభరణములను చెల్లించిరి. ఒక మహిళ తన 24 గాజులను చెల్లించెను. మరొక స్త్రీ తమ తల్లి తరపున లభించిన ఆభరణములను చెల్లించిరి. పాకిస్తాన్ నుండి వచ్చిన మరో స్త్రీ తమ క్రొత్త ఆభరణముల సెట్ మస్జిద్ కొరకు చెల్లించిరి. దీనిని వారు జనవరిలోనే తమ కూతురు వివాహము కొరకు కొనుగోలు చేసి యుండిరి. ఈ త్యాగము చేయువారందరికి అల్లాహ్ తాలా తన వద్ద నుండి గొప్ప ప్రతిఫలము నొసంగు గాక! వీరి ధనములో శుభము కలిగించుగాక! వీరి కుటుంబములో శుభము కలిగించుగాక! విశ్వాసము, నమ్మకములో వారిని పెంచుచు పోవుగాక! వీరందరిని ఈ మస్జిద్ హక్కు చెల్లించువారిగా చేయుగాక! ఈ మస్జిద్ వీరి ప్రార్థన ప్రమాణములను పెంచడమే కాక పరస్పరము ప్రేమానురగాములో పెంచుటకు కారణమగుగాక! ఈ ప్రేమానురాగమును చూచి ఇతరులకు ఇటువైపు శ్రద్ధ కలుగుగాక!

అహ్మదియేతరులైన పొరుగు ప్రజలు కూడ ఎంతో అనురాగము, ఆప్యాయత చూపిరి. ఒక జాపానీ మిత్రులు తన మూడంస్తుల పెద్ద గృహమును మీ అతిథులను ఇందులో బస చేయించగలరని జమాఅత్‌కు అందించిరి. మస్జిద్ ప్రారంభోత్సవము కొరకు ఇక్కడికి పెద్ద సంఖ్యలో అతిథులు వచ్చే అవకాశమున్నదని మస్జిద్ ప్రక్కవారికి తెలియగా తమ పార్కింగ్ స్థలమును ఇచ్చిరి. జాపానీయులు ఏదేని భవనమును ప్రారంభించేటప్పుడు ఆ భవనమును విలువైన పుష్పములతో అలంకరించుట ఇక్కడి సాంప్రదాయము. అహ్మదియ్య జమాఅత్ జాపాన్ తన మస్జిదును ప్రారంభించబోతున్నదని తెలుసుకొని ఇద్దరు జాపానీ మిత్రులు మేము దీనిని పుష్పములతో అలంకరించదలచితిమని తెలిపి, పూర్తిగా సహకరించిరి. మస్జిద్ రిజిస్ట్రేషన్‌లో ఒక ముస్లిమేతర న్యాయవాది సహాయమును కూడ ప్రస్తావించదలచితిని. వారు చాలా శ్రమించినారు. వీరు చట్టపరమైన సహాయము చేసినారు. ఎక్యో నజీమా గారు. నిస్వార్థమైన రీతిలో సహాయమందించినారు. వారి పని ఫీస్ 20 వేల డాలర్లు అగును. జాపాన్ మీద అహ్మదియ్య జమాఅత్ ఉపకారములున్నవి. వాటి బదులు ఈ పనిని నేను ఉచితముగా చేయుదునని అనిరి. కనుక వారెలాంటి ఫీస్ తీసుకోలేదు. నేను ఆరంభములోనే చెప్పినట్లు పత్రికలు, మీడియాలో కూడ చాలా చర్చ జరిగినది. అన్ని పెద్ద పత్రికలు, టి.వి. చానల్స్ ద్వారా పరిచయమైనది.

శాంతి, సామరస్య ఇస్లాం ప్రతినిధులని అహ్మదియ్య జమాఅత్ ఈ ప్రభావము ఇతరులపై గలదు. వీరు ప్రజా సేవ చేయుదురు. దీనిని స్థిరపరచుట, ఈ ప్రభావమును పెంచుట ఇక్కడ నివసించుచున్న అహ్మదీయుని బాధ్యత. ఇస్లాం శాంతియుత ధర్మమని సందేశమందించు అనుగ్రహము అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ప్రసాదించుగాక! మన మస్జిదులు ఇందుకు సంకేతము. తద్వారా ఈ జాతిలో ఇస్లాం స్వచ్ఛమైన సందేశము అందించుటకు విశాల మార్గములు తెరుచుకోవచ్చును. తమను పుట్టించిన ఉనికిని గుర్తించు, మానవ జాతి ఉపకారి హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమును గుర్తించు అదృష్టవంతులలో ఈ జాతి చేరుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................